విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 293 | సోమవారం 26-05-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


### ప్రాజెక్టుల గడువు పెంపునకు

## అనుమతి తప్పనిసరి

### ఆర్ అండ్ బీ శాఖ నిర్ణయం

**హైదరాబాద్, మే 25:** కొత్తగా చేపట్టనున్న, పాత ప్రాజెక్టులు నిర్దేశిత సమయంలో పూర్తి కాకుంటే సర్కారు ఆమోదం పొందిన తర్వాతే గడువు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ నిర్ణయించింది. ఆయా ప్రాజెక్టులు సమయానికి పూర్తి కాకుంటే.. వాటికి సంబంధించిన ఫైళ్లను ప్రభుత్వానికి సమర్పించాలని, ఆ ఫైళ్లు పరిశీలించి, ఆమోదించిన తర్వాతే గడువు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేయాలని రోడ్లు, భవనాలశాఖలో అంతర్గతంగా జారీ చేసిన సర్క్యులర్.. తీవ్ర చర్చనీయాంశమైంది. కాగా, ఎన్నడూ లేని ఈ నిబంధన తెర మీదకు తేవడం వల్ల కలిగే లాభ నష్టాలపై ప్రభుత్వానికి ఒకటి, రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని చీఫ్‌ఇంజినీర్ల కమిటీ భావిస్తున్నట్లు సమాచారం. కాగా, ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కాంట్రాక్టర్లు విజ్ఞప్తి చేసినా.. ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని తెలుస్తోంది.

# ఆపరేషన్ సిందూర్..
# మేడిన్ ఇండియా విజయం

### ఉగ్ర పోరులో కీలక మలుపు.. ఇది కేవలం సైనిక చర్య కాదు భారత్ పరివర్తనకు నిదర్శనం: ప్రధాని

**న్యూఢిల్లీ, మే 25:** 'ఆపరేషన్ సిందూర్' టెర్రరిజంపై పోరులో కీలక మలుపుగా ప్రధాని మోదీ పేర్కొన్నారు. 'మేడిన్ ఇండియా' ఆయుధాలు, వ్యవస్థలు దీని విజయంలో కీలక భూమిక నిర్వహించాయన్నారు. 'ఇవాళ దేశం మొత్తం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏకమైంది. భారత్ అసలు బలం ఇదే. ఈ సందర్భంగా దేశవాసులందరినీ ఒకటి కోరుతున్నాను. అవకాశం ఉన్న చోట.. మన జీవనావసరాలకు దేశీయంగా ఉత్పత్తి అయ్యే వస్తువులను మాత్రమే వాడదామని అందరం ప్రతిజ్ఞ చేద్దాం' అని పిలుపిచ్చారు. ప్రతి నెలా చివరి ఆదివారం ఆకాశవాణిలో ప్రధాని 'మన్ కీ బాత్' ప్రసంగం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఆదివారం 122వ సంచికలో పాకిస్థాన్, దాని ప్రేరిత ఉగ్రవాదులపై 'ఆపరేషన్ సిందూర్' గురించి వివరించారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు, ఉపముఖ్యమంత్రులు, నేతలు ఢిల్లీలో మూకుమ్మడిగా ఈ కార్యక్రమం విన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి 'మన్ కీ బాత్'లో మోదీ మాట్లాడారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీరు (పీవోకే)ల్లో భారత సైన్యం నాశనం చేసిన ఉగ్రవాద స్థావరాల ఫొటోలను ఈ సందర్భంగా ఆయన విడుదల చేశారు. ప్రధానంగా పీవోకేలో ధ్వంసమైన గుల్పూర్, అబ్బాస్, బర్నాలా క్యాంపుల గురించి ప్రస్తావించారు. జమ్మూకశ్మీరులోని రాజౌరీ, పూంచ్‌లలో కార్యకలాపాలు నిర్వహించే లష్కరే తయ్యిబా టెర్రరిస్టులకు గుల్పూర్ శిబిరం ప్రధాన స్థావరం. అబ్బాస్... లష్కరే ఆత్మాహుతి బాంబర్ల శిక్షణకు సంబంధించిన కీలక కేంద్రం. ఆయుధ శిక్షణ, ఐఈడీల తయారీని బర్నాలాలో నేర్పుతారు. ఉగ్రవాద స్థావరాలపై భారత బలగాలు కచ్చితత్వంతో దాడియడం అసాధారణమని మోదీ అన్నారు. 'మన ఇంజనీర్లు, సాంకేతిక సిబ్బంది, ఆపరేషన్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరి శ్రమకూ ఈ విజయం చిహ్నం. ఆపరేషన్‌సిందూర్ యావజ్జాతిలో దేశభక్తి భావన చొప్పించింది' అని చెప్పారు. 'ఆపరేషన్ విజయవంతానికి.. ఆత్మనిర్భర భారత్ స్ఫూర్తితో దేశీయంగా పెరిగిన రక్షణ సామర్థ్యం ప్రధాన కారణం. దేశీయంగా రూపుదిద్దుకున్న ఆయుధాలు, టెక్నాలజీ శక్తికి మన సైనికుల శౌర్యం తోడయింది. ఆపరేషన్ సిందూర్.. స్థానికత కోసం గళమెత్తేందుకు (వోకల్ ఫర్ లోకల్') సరికొత్త ఉత్తేజాన్ని ఇచ్చింది. ఇది దేశభక్తిని ఇనుమడింపజేయడమే గాక.. స్వావలంబన స్ఫూర్తిని కూడా బలోపేతం చేసింది. మనందరం ఒక్క అడుగు ముందుకేస్తే భారత పురోగతికి పెద్దఎత్తున తోడ్పడుతుంది' అని మోదీ ఉద్ఘాటించారు. 'వోకల్ ఫర్ లోకల్' ఉద్యమంలో భాగంగా చాలా మంది భారతీయులు.. తమ సెలవు దినాలను దేశీయంగానే గడపాలని నిర్ణయించుకున్నారని చెప్పారు. పలువురు యువత భారత్‌లోనే పెళ్లి చేసుకుంటామని అంటున్నారన్నారు. టర్కీ నగరం ఇస్తాంబుల్ నగరం అంతర్జాతీయంగా పెళ్లిళ్లకు పెట్టింది పేరు. అయితే, ఆ దేశం ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్‌కు మద్దతివ్వడంతో టర్కీని బాయ్‌కాట్ చేయాలన్న డిమాండ్ పెరుగుతోంది ఈ నేపథ్యంలో మోదీ విదేశాల్లో పెళ్లిళ్ల అంశాన్ని ప్రస్తావించడం విశేషం.



## ఉగ్రదాడులకు ప్రతి దాడి తప్పదు

### రాహుల్ ఎవరి వైపు మాట్లాడుతున్నారు?: కిషన్‌రెడ్డి



**బేగంపేట/హైదరాబాద్/న్యూఢిల్లీ, మే 25:** ఉగ్రదాడుల్లో ప్రజలు చనిపోతే నివాళులర్పించే విధానానికి ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం స్వస్తి పలికిందని.. దాడి చేస్తే ప్రతి దాడి తప్పదని.. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఒకరిని చంపితే వంద మందిని చంపుతామని చూపించామని తెలిపారు. ప్రధాని మోదీ మన్ కీ బాత్ 122వ ఎపిసోడ్‌ను ఆదివారం సనత్‌నగర్ నియోజకవర్గంలో ప్రజలు, బీజేపీ నాయకులతో కలిసి ఆయన వీక్షించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. 46 ఏళ్లుగా పాక్ ఉగ్రవాదాన్ని భారత్‌పై ఎగదోస్తూ అనేక మంది ప్రాణాలను బలితీసుకుంటోందని అన్నారు. ఈ దాడులు జరిగినప్పుడు నివాళులర్పించి సరిపెట్టుకునే వాళ్లమని.. కానీ 2014లో మోదీ ప్రభుత్వం వచ్చాక సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాదాన్ని, ఉగ్రవాదాన్ని పెంచి పోషించే దేశాన్ని కూడా మట్టి కరిపిస్తామనే గట్టి సందేశాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. కాగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటనలను చూస్తే.. ఆయన మన సాయుధ దళాల స్థైర్యాన్ని బలహీనపరచడానికి, స్వదేశీకరణ ప్రయత్నాలకు అడ్డంకులు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని అర్థమవుతోందని కిషన్‌రెడ్డి విమర్శించారు. ఇతర దేశాల డ్రోన్లను ప్రశంసించడం నుంచి రాఫెల్ కొనుగోలును ఒక కుంభకోణంగా మాట్లాడటం వరకు.. అగ్నివీర్‌ను విమర్శించడం నుంచి మేక్ ఇన్ ఇండియా ప్రయత్నాలను దెబ్బతీయడం వరకు రాహుల్ ఎప్పుడూ భారత్ తరఫున మాట్లాడలేదని స్పష్టం చేశారు. మరి ఆయన ఎవరి తరఫున మాట్లాడుతున్నారని కిషన్‌రెడ్డి ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. బీఆర్ఎసలో కేటీఆర్ ఆధిపత్యాన్ని అడ్డుకునేందుకు కవిత లేఖాస్త్రాన్ని సంధించిందని ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. కేసీఆర్ ప్రతిపాదిస్తున్న కేటీఆర్‌ను కవిత సవాలు చేస్తూ, కేటీఆర్ నాయకత్వాన్ని అంగీకరించనని చెప్పకనే చెబుతున్నారని అన్నారు.

## రూ.555 కోట్లతో గిరిజన ఆవాసాలకు రోడ్లు

### ఎన్డీయే సీఎంలు, ఉపముఖ్యమంత్రుల సదస్సులో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**న్యూఢిల్లీ, మే 25:** ఆపరేషన్ సిందూర్ ద్వారా భారతదేశ శక్తి సామర్థ్యాలను ప్రధాని మోదీ ప్రపంచానికి చాటిచెప్పారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొనియాడారు. ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎంల సదస్సులో ఆయన ప్రసంగించారు. 'కేంద్రం నిధులు సమకూరుస్తున్న పీఎం జన్‌మన్ కార్యక్రమం ద్వారా ఏపీలో రూ.555.61 కోట్ల నిధులతో ఏడు జిల్లాల్లోని 239 పీవీటీజీ ఆవాసాలకు 612.72 కి.మీ. మేర రహదారులు నిర్మిస్తున్నాం. దీనివల్ల సుమారు 50వేల మందికి రోడ్డు సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. ప్రతి ఒక్కరికీ, అన్ని ప్రాంతాలకూ అభివృద్ధి ఫలాలు అందాలనే ఉద్దేశంతో ప్రధాని చర్యలు తీసుకుంటున్నారు. ఆ స్ఫూర్తితోనే ఎన్డీఏ పాలిత రాష్ట్రాలు ముందుకు వెళ్తున్నాయి. ఏపీలో ఎస్సీ వర్గీకరణకు చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం



తెలిపింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ 3నెలల పాటు రాష్ట్రంలో పర్యటించి రూపొందించిన నివేదిక ప్రకారం వర్గీకరణ చేపట్టాం. కుల గణన చేపట్టడం ద్వారా దేశంలో ఉన్న కులాల పరిస్థితులు, వారి జీవనం, వృత్తులు, స్థితిగతులు తెలుస్తాయి. వారి జీవనోపాధుల మెరుగుదలకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో, ఏ పథకాలు అమలు చేయాలో ప్రభుత్వానికి స్పష్టత వస్తుంది' అని పవన్ పేర్కొన్నారు.

### ఉగ్రవాదం మానవాళికి

## పెద్ద శత్రువు

### ప్రపంచమంతా ఏకమై అంతం చేయాలి: వెంకయ్య

### లండన్‌లో తెలుగు వారి ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగం



**హైదరాబాద్, మే 25:** ఉగ్రవాదం మానవాళికి పెద్ద శత్రువు అని, దానిని తుద ముట్టించడానికి ప్రపంచ దేశాలన్నీ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఆదివారం ఆయన లండన్‌లోని వీహెచ్‌పీ హిందూ సెంటర్‌లో బ్రిటిష్– భారత తెలుగు సంస్కృతి సంఘం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా ప్రసంగించారు. పహల్గాం ఉగ్రదాడి ప్రపంచ మానవాళి చరిత్రలోనే అత్యంత దుర్మార్గమైన, హేయమైన చర్య అని అన్నారు. దీనికి ఉగ్రవాదులు తగిన మూల్యం చెల్లించుకున్నారని, భారతదేశం ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను నేలమట్టం చేసిందని చెప్పారు. ఆపరేషన్ సింధూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాదని, అది 145 కోట్ల మంది భారతీయుల సంకల్పం, ఐక్యతకు నిదర్శనమని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాద నిర్మూలనకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ప్రత్యేక కార్యాచరణను రూపొందించాలని కోరారు.

## మహోన్నత ఆదర్శమూర్తి ఫూలే

### వెనుకబడిన వర్గాల వికాసానికి స్ఫూర్తి ప్రదాత: పొన్నం



**హైదరాబాద్, మే 25:** సామాజిక సంస్కరణలు, సమానత్వం, విద్యావ్యాప్తికి ఎనలేని కృషి చేసిన మహోన్నతమైన ఆదర్శమూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన మహాత్మా జ్యోతిరావు పూలే సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. సామాజిక మార్పు, సంస్కరణలు, సమానత్వం, మహిళా సాధికారత కోసం జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే దంపతులు అమూల్యమైన సేవలను అందించారని కొనియాడారు. ప్రముఖ సామాజిక వేత్త కంచె ఐలయ్య సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పూలే సినిమాను తెలుగులో డబ్బింగ్ చేయించనున్నట్లు తెలిపారు. పూలే సినిమా వీక్షించిన వారిలో ప్రభుత్వ సహలదారు కేశవ రావు, సామాజిక వేత్త కంచె ఐలయ్య, ఎంపీలు సురేష్ షెట్కర్, అనిల్ కుమార్ యాదవ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తదితరులు ఉన్నారు.

# పార్టీ మీ జాగీరా?

### మీరేమైనా గుత్త పట్టారా?.. అక్కకు హక్కులు లేవా?

### కవితకు మద్దతుగా సోషల్ మీడియాలో ఆమె సన్నిహితుల పోస్టులు

### కవితకు మద్దతుగా సోషల్ మీడియాలో ఆమె సన్నిహితుల పోస్టులు

### కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూ విమర్శనాస్త్రాలు

### కుట్రలపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నలు

### అధినేత నిర్ణయంపై బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్కంఠ

### కేసీఆర్‌తో కేటీఆర్ భేటీపై ఆసక్తికర చర్చ

**హైదరాబాద్, మే 25:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు.. ఆయన కుమార్తె కవిత రాసిన లేఖ వ్యవహారం, కేసీఆర్ చుట్టూ దయ్యాలున్నాయన్న ఆమె వ్యాఖ్యలు ఆ పార్టీలో రోజురోజుకూ మరింత చర్చనీయాంశంగా మారుతున్నాయి. కవితకు మద్దతుగా వాట్సాప్, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని పోస్టులు ఆమెకు వ్యతిరేకంగా కూడా వస్తున్నాయి. అయితే ఆదివారం.. కవితకు అత్యంత సన్నిహితంగా ఉండే ఒకరు పెట్టిన పోస్టు బీఆర్ఎస్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూ ఆ పోస్టు ఉంది. పార్టీ అంతర్గత విషయాలు అంతర్గతంగానే మాట్లాడాలన్న కేటీఆర్.. పార్టీకి వ్యతిరేకంగా బహిర్గతంగా మాట్లాడిందెవరో చెప్పాలని అందులో పేర్కొన్నారు. కవిత రాసిన లేఖను ఎవరు బహిర్గతం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. తనపై కుట్రలు జరుగుతున్నాయని, పార్టీ స్పందించాలని కవిత అన్నప్పుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రజాస్వామ్యయుతమైన పార్టీ అని, అందరికీ స్వేచ్ఛ ఉంటుందని చెప్పిన కేటీఆర్.. సమన్యాయం ఎందుకు పాటించడం లేదని నిలదీశారు. కేటీఆర్‌పై, హరీశ్‌రావుపై ఆరోపణలు వస్తే కేసులు వేసేందుకు ముందుండే పార్టీ.. కవిత విషయంలో ఎందుకు అంటీముట్టనట్లు వ్యవహరించిందని ప్రశ్నించారు. పెద్దవారిపై జరుగుతున్న కుట్రలపైనే స్పందించకపోతే సామాన్య కార్యకర్తల పరిస్థితేంటని నిలదీశారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మీకు ఎలాంటి బాధ్యతలు లేవా? అని ఆ పోస్టులో ప్రశ్నించారు. పార్టీలో కుట్రలు చేసేవారిని, అంతర్గత విషయాలను బహిర్గతం చేసేవారిని వదిలి.. లేఖ రాసిన వారిని, కుట్రలు ఎదుర్కొంటున్న వారిని అనడంలో కేటీఆర్ ఉద్దేశమేంటో చెప్పాలన్నారు. "కేటీఆర్ చాలా హుషారుగా వ్యవహరిస్తున్నారు. పార్టీ ఏమైనా మీ జాగీరా? గుత్త పట్టారా? అక్కకు హక్కులు లేవా?" అని నిలదీశారు. ఈ పోస్టును ఉద్యమకారులు, కవితకు అత్యంత సన్నిహితులైన వారందరికీ పంపించారు. 'తెలంగాణ విత్ కవితక్క', 'వియ్ స్టాండ్ విత్ కవితక్క' పేరుతో సర్క్యులేట్ చేశారు. చివరిగా 'జై తెలంగాణ.. జై కేసీఆర్' నినాదంతో ముగించారు. కాగా, ఈ పోస్టుపై కూడా బీఆర్ఎస్ వర్గాలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. కవిత ప్రమేయం లేకుండా, ఆమె అనుమతి లేకుండా పోస్టు చేసే ధైర్యం అత్యంత సన్నిహితులు చేయబోరని అంటున్నారు. మరోవైపు కవిత ధోరణి, వ్యవహారశైలి చూస్తుంటే.. పార్టీలో ఇక కొనసాగలేరేమోనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆమె మాత్రం కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తానని చెబుతున్నారు. తాను రాసిన లేఖపై కవిత స్పష్టత ఇచ్చి రెండు రోజులైనా.. ఈ అంశంపై పార్టీ అధినేత కేసీఆర్ ఇంతవరకు స్పందించలేదు. దీంతో ఈ పరిణామాలు ఎటువైపునకు దారి తీస్తాయోనని గులాబీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. అసలు కవితను కేసీఆర్ పిలిచి మాట్లాడతారా? లేదా? అన్న సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. రోజులు గడుస్తున్న కొద్దీ శ్రేణుల్లో ఈ ఆసక్తి ఎక్కువగా పెరుగుతోంది. అయితే 'సామాజిక తెలంగాణ రావాలి' అంటూ కవిత గతంలో చేసిన వ్యాఖ్యలపై కేసీఆర్ కొంత ఆగ్రహంతో ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఏదైనా విషయంలో తనతో విభేదిస్తే కేసీఆర్‌కు నచ్చదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. అటువంటి వ్యక్తుల ముఖం చూడటానికి కూడా ఇష్టపడరని అంటున్నారు. ప్రస్తుతం కవితకు కూడా బహుశా అదే పరిస్థితి ఉండవచ్చని చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో కేసీఆర్ వేచిచూసే ధోరణి అవలంబిస్తుంటారని,



తొందరపడి స్పందించరని అంటుంటారు. స్పందిస్తే వారికి అనవసర ప్రచారం కల్పించినట్లు అవుతుందని, వారిని ప్రజల్లో పెద్దవాళ్లను చేశామన్న భావన కలుగుతుందన్న ధోరణిలో కేసీఆర్ ఉంటారని చెబుతుంటారు. మరోవైపు శనివారం ఎర్రవల్లి ఫామ్‌హౌసలో కేసీఆర్‌తో ఆయన కుమారుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ అయ్యారు. మధ్యాహ్నం అక్కడికి వెళ్లిన కేటీఆర్.. సాయంత్రం వరకు కేసీఆర్‌తోనే ఉన్నారు. ఆ సందర్భంలో పార్టీలో వ్యక్తమయ్యే భిన్నాభిప్రాయాలకు తొందరపడి స్పందించాల్సిన అవసరం లేదని కేసీఆర్ చెప్పినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇంటి పరువు రచ్చకెక్కడంతో డ్యామేజ్ కంట్రోల్ ఎలా చేస్తారా.. అని పార్టీ శ్రేణులు ఎదురుచూస్తున్నాయి. కవిత అంశంపై ఎక్కడో ఒకచోట ఫుల్‌స్టాప్ పెట్టకపోతే అనవసరంగా విపక్షాలకు ఆయుధాలను ఇచ్చినట్లవుతుందని పార్టీ సీనియర్ నేతలు అభిప్రాయపడుతున్నారు. త్వరగా డ్యామేజ్ కంట్రోల్ చేయకుంటే ముమ్మందు ఈ అంశాన్ని అధికార, విపక్షాలు సీరియల్‌గా సాగదీసే అవకాశం ఉందని అంటున్నారు.

## మూడు రోజుల్లో రాష్ట్రానికి నైరుతి

### రేపు బంగాళాఖాతంలో అల్పపీడనం

### నేడు, రేపు తెలంగాణకు భారీ వర్షసూచన

**విశాఖపట్నం/హైదరాబాద్, మే 25:** నైరుతి రుతుపవనాలు ఆదివారం మహారాష్ట్రలోనికి ప్రవేశించాయి. అరేబియా సముద్రంలో అనేక ప్రాంతాలు, కర్ణాటకలో పలు ప్రాంతాలు, వీటికి ఆనుకొని ఉన్న మహారాష్ట్రలో కొంత భాగం, బంగాళాఖాతంలో మరికొన్ని ప్రాంతాలు, ఈశాన్య భారతంలో మణిపూర్, నాగాలాండ్‌లో పలు ప్రాంతాల వరకు రుతుపవనాలు విస్తరించాయి. రానున్న మూడు రోజుల్లో కర్ణాటక, మహారాష్ట్రతోపాటు ఏపీ, తెలంగాణలో కొన్ని భాగాలు, తమిళనాడులో మిగిలిన భాగాలు, ఈశాన్యభారతంలో మరిన్ని ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించనున్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. అయితే ఆదివారంనాటికి మధ్యమహారాష్ట్రలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం బలహీనపడిన తర్వాత దాని అవశేషాలు (ఉపరితల ఆవర్తనం) తెలంగాణ, కోస్తాంధ్ర మీదుగా పశ్చిమమధ్య బంగాళాఖాతంలోకి ప్రవేశించి అక్కడ అల్పపీడనంగా మారుతుందని పలు వాతావరణ మోడళ్లు అంచనా వేస్తున్నాయి. ఇది తర్వాత బలపడి ఉత్తర వాయువ్యంగా ఉత్తర ఒడిశా వైపు పయనించనుంది. దీనివల్ల రుతుపవనాలు మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఏపీ, దానికి ఆనుకుని ఒడిశా పరిసరాల వరకు ఈ నెల 27వ తేదీనే విస్తరించనున్నాయని కొందరు నిపుణులు అంచనా వేస్తున్నారు.

# శాంతి చర్చలు ...ఎన్కౌంటర్లు?



మావోయిస్టుల నిర్మూలనలో భాగంగా 2024 జనవరిలో ఆపరేషన్' కగార్ ను కేంద్ర ప్రభుత్వం చేపట్టి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో వేలాది సాయిద బలగాలను మోహరించి వేలాదిమంది మావోయిస్టులను ఎన్కౌంటర్ లు చేసిన సంఘటన కొన్ని రోజులుగా నిత్యకృత్యమైతుంది ప్రస్తుతం. ఉన్న ఊరుని కన్నవారిని వదిలిపెట్టి ఏమీ లేనోళ్ల కోసం, అణగారిన, ఆదివాసి ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని సమానత్వ హక్కులు సాధించాలని అంతరాళు లేని సమాజాన్ని ఆర్థిక సమానత్వాన్ని సాధించాలని దశాబ్దాలుగా ఆకలిని నిద్రను వదిలేసి రాజీలేని పోరాటాలు చేస్తున్నటువంటి మావోయిస్టులు ఆనాటి నుండి నేటి వరకు దొరల భూములు ఎన్ని పంచినా ఒక్క సెంటు భూము వీళ్ళు అడగలే, చెరువుకుంటలేని పోసినా ఒక్క చేను కంకి వీళ్ళు ముట్టలే, ఆకలి ద ప్పులు మరిచి అడివిలో అన్నలై తిరుగుతూ తుపాకితో రాజ్యం సాధిస్తామని ఉద్యమాలు మొదలు పెట్టినారు ప్రజా ఉద్యమాల కోసం బలిదానాలు ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వాఏం ఆపరేషన్ కగార్ పేరిట వేలాదిమంది ఉద్యమకారులను ఎన్కౌంటర్ చేసింది.ఽ

దీంతో మావోయిస్టులు ఈ ఏడాది మార్చి 28న శాంతి చర్చల ప్రతిపాదన చేశారు. కానీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ, చతిస్గడ్ సరిహద్దులో భారీ ఎత్తున బ్లాక్ ఫారెస్ట్ ఆపరేషన్ చేపట్టి క్రమంగా చత్తీస్గడ్ ,జార?ండ్ రాష్ట్రాలలో ఎన్కౌంటర్లు మొదలుకొని తాజాగా సుప్రీం కమాండర్ నంబాల కేశవరావు తో పాటు 27 మందిని ఒకే రోజు బుటాక పు ఎన్కౌంటర్లు చేసి ఇది ఏదో గొప్పగా విజయం సాధించినట్లు కేంద్ర ప్రభుత్వ పెద్దలు సంబరపడుతున్నారు. కానీ దీని వెనుక శాస్త్రీయమైన ,సహేతుకమైన కుట్రలు కుతంత్రాలు దాగున్నాయి అనేది యదార్థం. కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తున్న కేంద్ర ప్రభుత్వం పచ్చని అడవి ప్రాంతంలో మధ్య భారత దేశంలో ముఖ్యంగా అటవీ ప్రాంతంలో యురేనియం నిక్షేపాల కోసం నక్సలిజామ్ న్ని అంతం చేస్తున్న ది అనేది మేధావుల వాదన వాస్తవం. అంతేకాకుండా వ్యాపారస్తులకు ఇబ్బందులు కాకుండా పేద వర్గాలు దోచుకునేటువంటి శక్తులకు నక్సలైట్లు అడ్డం కాకూడదనే ఉద్దేశంతో మావోయిజాన్ని అంతం చేయాలని కేంద్రం పంతం పట్టింది. కానీ ఈ సమాజంలో ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందనేది ఎంత యదార్థమో సమాంతరంగా నక్సలిజం కూడా ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తూ వారి కోసమే పనిచేస్తున్న అనేది సత్యం. ఎందుకంటే నక్సలిజం ప్రభావం ఉన్న రోజుల్లో గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించాలంటే భయపడేవారు, సారా కొట్టులు వైన్సులు నిర్వహించే వారు కూడా భయపడేవారు. అంతేకాకుండా నది తీరాల్లో వాగుల్లో అక్రమ ఇసుక వ్యాపారం చేసేవారు కూడా చేయాలని ఆలోచన వచ్చిన భయపడేవారు. కానీ నేడు ఎక్కడ చూసినా అక్రమ ఇసుక దందా, ప్రతి గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ యువత పెడదారిన పడుతూ, పదుల వయసులోనే అనారోగ్యం పారిన పడుతూ చనిపోతున్నారు. సమాజంలో మంచి తో పాటు చెడు కూడా విస్తరిస్తుంది పోలీసుల కంటే నక్సలైట్లకే నాయకులు తప్పులు చేసేవారు వ్యాపారస్తులు భయము బాధ్యతగా వ్యవహరిస్తారు. విద్య ద్వారానే చైతన్య వస్తుందని గ్రామ గ్రామానికి బడులు ఏర్పాటు చేయాలని ఉద్యమించిన వారు కూడా మావోయిస్టులే, ఉద్యోగస్తులు కూడా బాధ్యతగా వారి విధులు నిర్వహించేవారు అవినీతి అక్రమాలు చేయాలంటే భయపడేవారు.

**తోవ్వ ముచ్చట్లు**

భారత రాజ్యాంగం ప్రకారం కూడా ఎవరైనా ఆత్మ రక్షణకు తప్ప చంపే అధికారం ఎవరికి లేదు. అది ప్రభుత్వాన్ని గాని, మావోయిస్టుల గానీ ఇటు వర్గాలకు వర్తిస్తుంది. చర్చలకు సిద్ధమైన మావోయిస్టు ప్రతినిధులను వెంటనే ప్రభుత్వం పిలుచుకొని శాంతి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకొని సమాజంలో నెలకొన్న అసాధారణ పరిస్థితిలను, బూటకపు ఎన్కౌంటర్లను వెంటనే నిలిపివేయాలని యావత్ పౌర సమాజం డిమాండ్ చేస్తుంది. దేశంపై దాడి చేసిన ఉగ్రవాదులకు సైతం పాకిస్తాన్ ను సైతం భయభ్రాంతులకు గురిచేసి, వెంటనే యుద్ధాన్ని నిలిపివేసినటువంటి కేంద్ర ప్రభుత్వ పెద్దలు మావోయిస్టుల పట్ల కూడా ప్రగాఢ సానుభూతిని చూపిస్తూ సమస్యను పరిష్కరించాలని వ్యక్తులను అంతమొందిస్తే ఒరిగేది ఏముండదు. ఒక ఉద్యమకారుడు చనిపోతే ఒక 100 మంది ఉద్యమకారులు ఆవిర్భవిస్తారు పుట్టుకొస్తారనేది రాజకీయ నాయకులకు తెలియా న విషయం కాదు. మావోయిజం అజే యమైనది. ప్రజలే శాశ్వతమైన వారు ప్రభుత్వాలు సిద్ధాంతాలు పార్టీ విధానాలు రాజకీయ పార్టీల అధికార మార్పిడి మాత్రమే కాలానుగుణంగా మారుతుంటాయి . ఎన్కౌంటర్లు ఆపరేషన్ క గా ర్ పై సమగ్రమైన న్యాయవిచరణ కూడా జరిపించాలి. ఈ సిద్ధాంతం పరమైన రణంలో పేద ,మధ్యతరగతి వర్గాల చెందిన ఉద్యమకారులు, వారితో పోరాడి చనిపోతున్న పోలీసు, బలగాలు మిత్రులకు జోహార్లు అర్పిస్తూ కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపరేషన్ కగారును నిలిపివేస్తూ అమాయకులైన ఆదివాసులను చైతన్యపరిచి ఈ నరమేధానికి ముగింపు పలకాలని కోరుకుందాం.

**విశ్లేషణ: కునురు .శ్రీనివాస్ గౌడ్**

# పశువుల అక్రమ రవాణాను అరికట్టండి



**చర్ల, మే 25**

చర్ల మండలంలో ఆవుల అక్రమ రవాణా రోజుకి విపరీతంగా పెరిగిపోతుందనీ తక్షణమే ఈ అక్రమ రవాణా నీ అధికారులు అరికట్టాలని బీఎస్పీ చర్ల మండల అధ్యక్షులు కొండా చరణ్ డిమాండ్ చేశారు. నిబంధనలను తుంగలో తొక్కుతూ అధిక సంఖ్యలో ట్రాలీలలో లారీల్లో పశువులను అత్యంత దారుణంగా కుక్కి కుక్కి మెడలు విరిచి కాళ్ళు కట్టేసి నీరు లేకుండా గడ్డి పెట్టకుండా అత్యంత హింసాత్మకంగా పశువుల రవాణా చర్ల మండల కేంద్రంగా కొనసాగుతుందనీ అతి పవిత్రంగా భావించే ఆవులు అక్రమ రవాణాకు గురి కావడం పట్ల చర్ల మండల హిందూ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తుందనీ అన్నారు .రాత్రి పగలు తేడా లేకుండా ఆవుల అక్రమ రవాణా జరుగుతుంటే స్థానిక అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. సంత పాటదారుల కనుసన్నల్లోనే ఈ అక్రమ రవాణా కొనసాగుతున్నట్లు విస్తృతంగా ప్రజల్లో ప్రచారం జరుగుతుందనీ తెలిపారు. అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోకాపోవడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆవుల అక్రమ రవాణానీ అరికట్టాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు చర్ల నుండి ములుగు వైపుగా హైదరాబాదుకు ఈ పశువులను తరలిస్తున్నారని అన్నారు.అధికారులు ఈ విషయాన్ని చూసి చూడనట్లు ఉండడంతో కొందరు అక్రమార్కులు ఎటువంటి భయం లేకుండా యథేచ్ఛగా మూగజీవాలను అక్రమ రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనీ ఆరోపించారు కొన్నిసార్లు ప్రజలు ఫిర్యాదు చేస్తున్నప్పటికీ చర్యలు శూన్యంగా ఉంటున్నాయని అన్నారు. ఒక్కోసారి వార్తలు రాస్తున్న విలేకరులపై కూడా దాడులకు దిగుతున్నారని అన్నారు కేవలం ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే జరగవలసిన పశువుల సంత చర్ల లో నిరంతరం ప్రతి రాత్రి యథేచ్ఛగా కొనసాగుతుందనీ తెలిపారు పంచాయతీ చూపించిన పరిమితి ప్రదేశాల్లో కాకుండా మండలంలో ఇతర ప్రాంతాలలో కూడా ఆవులను అధిక సంఖ్యలో కట్టేస్తున్నారు పశువుల క్రయవిక్రయాలపై కేంద్రం ఎన్నో నిబంధనలు విధించినప్పటికీ ఏమి కూడా పాటిస్తున్నట్టు కనిపించడం లేదు అని అంతేకాకుండా బహిరంగం ప్రదేశాల్లో కొన్నిచోట్ల ఆవులు ఎద్దులు గేదలు కళేబరాలను విక్రయాలు చేస్తున్నారని వాటిని హైదరాబాద్ కి తరలిస్తున్నారని తెలుస్తోందనీ అధికారులు తప్పనిసరిగా ఈ విషయంపై దృష్టి సారించాలని కోరారు. పశు రవాణా చట్టం 1978 ద్వారా పశువులను ఇతర ప్రాంతాలకు తరలించాలంటే మండల స్థాయి తీర్మానం చేయాల్సి ఉంటుందనీ ఒక ట్రాలీ అయితే రెండు పశువులు లేదా లారీ అయితే నాలుగు పశువులను మాత్రమే ఎక్కించాలనీ వాటికి నీరు ఉండాలి మేత తప్పకుండా ఉండాలనీ ప్రతి అరగంటకు ఒకసారి పశువులను వాహనం దింపి సేదతీరే విధంగా చర్యలు తీసుకోవాలనీ అన్నారు గర్భంతో ఉన్న పశువులను ఎట్టి పరిస్థితుల్లో తరలించకూడదనీ అలా కాదని రవాణా చేస్తే ఆ వాహనాన్ని పోలీసులు సీజ్ చేయాలనీ తరలిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ అయితే ఇక్కడ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని జరుగుతున్న పరిణామాల దృష్ట్యా అర్థమవుతుంది అని అన్నారు .అధికారుల నిర్లక్ష్యం కారణంగా చర్ల మండల కేంద్రం నుంచి భారీ ఎత్తున గోవులు చర్ల మండలం నుండి జిల్లాలకు రాష్ట్రాలకు తరలిస్తున్నారనీ వాపోయారు తక్షణమే ఈ అక్రమ రవాణాని ఉన్నతాధికారుల జోక్యం చేసుకొని నిలిపివేయాలని అక్రమ పశువుల రవణదారులపై కఠినమైన చర్యలు తీసుకొని మూగజీవాలను అక్రమ రవాణా దారుల నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు .లేని ఎడల గోవుల రక్షణ కొరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# న్యాయ కళాశాలను మంజూరుచేయాలి

**ఈ నెల 31ధర్నాను జయప్రదం చేయండి**

**గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ**



**చర్ల, మే 25 :** చర్ల మండలం ఆదివారం కొయ్యూరు పంచాయతీ రేగుంట గ్రామంలో చర్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ దొర మాట్లాడుతూ భద్రాచలం కేంద్రంగా ఒక న్యాయ కళాశాల మంజూరు చేయాలనే ఒక ఉద్యమ రూపంలో ప్రభుత్వానికి తెలియజేయాలని ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్గఢ్ ,తెలంగాణ రాష్ట్రం సరిహద్దులో అయా రాష్ట్రాలకు కేంద్ర బిందువుగా ఉన్న భద్రాచలం కేంద్రంగా ఒక న్యాయ కళాశాల మంజూరు చేస్తే ఈ ప్రాంత ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనారిటీ ,పేద విద్యార్థులు న్యాయ శాస్త్రంలో చదువుకునే ఒక గొప్ప అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాలు విద్యపై ప్రత్యేక దృష్టి సారించి ఈ ఏజెన్సీ ప్రాంతాలలో విద్యాభివృద్ధికి కృషి చేయడానికి ఇలాంటి న్యాయ కళాశాలలు ఏర్పాటు చేసే అవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. షెడ్యూల్ ప్రాంతం పంచాయతీరాజ్/ పేసా /చట్టం 1998 లోబడి మరియు షెడ్యూల్ ప్రాంతం/ పెసా/చట్టం నియమాలు 2011 జీవో నెంబర్ 66 తేదీ 24/3/ 2011 లోని విద్యా హక్కు చట్టం 1982 ప్రకారం షెడ్యూల్ ఏరియా/ పేసా /.చట్టం. 1998 లోని విద్యా చట్టం 1982 ప్రకారం /టీఏసి/. ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని జీవో నెంబర్ 3 కి బదులుగా మరొక జీవో షెడ్యూల్ ప్రాంత పంచాయతీరాజ్ పీసా చట్టం 1998 లోబడి మరియు షెడ్యూల్ ప్రాంత పంచాయతీరాజ్ విస్తరణ పీసా నియమాలు. 2011 జీవో నెంబర్ 66 ది 24 /3 /2011 లోని విద్య చట్టం. 1982 ప్రకారం. పీసా చట్టం 1998 ప్రకారము రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయవచ్చునని అన్నారు.

# మహిళపై గ్యాంగ్ రేప్

## మధ్యప్రదేశ్‌లో నిర్భయ తరహా ఘటన



తొవ్వ డెస్క్ మే 25:

మధ్యప్రదేశ్?లో నిర్భయ తరహా ఘటన జరిగింది. ఓ మహిళపై సామూహిక అత్యాచారం పాల్పడ్డారు కామాంధులు. అనంతరం ఆమె ప్రైవేట్ భాగాల్లోకి ఇనుప రాడ్‌ను చొప్పించారు. దీంతో గర్భాశయం బయటకొచ్చి బాధితురాలు మరణించింది. ఈ ఘటనలో ఇద్దరు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఖాండ్వా జిల్లాలోని ఓ గ్రామంలో శుక్రవారం ఒక వివాహ కార్యక్రమం జరిగింది. ఈ పెళ్లికి స్థానికులతో పాటు, సమీప గ్రామ ప్రజలు కూడా హాజరయ్యారు. బాధితురాలు కూడా తన తన కుటుంబంతో కలిసి వివాహానికి హాజరైంది. కానీ అకస్మాత్తుగా శుక్రవారం రాత్రి అదృశ్యమైంది. మరుసటి రోజు (శనివారం) ఉదయం గ్రామంలోని ఒక ఇంటి వెనుక బాధితురాలి పడి ఉండటాన్ని కొందరు మహిళలు గమనించారు. వెంటనే బాధితురాలి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మహిళ ఇద్దరు కుమారులు ఆమెను ఇంటికి తీసుకెళ్లారు. తనపై జరిగిన ఉదంతాన్ని చెప్పేలోపే బాధితురాలు తుదిశ్వాస విడిచింది.శరీరంపై గాయాల గుర్తులుబాధితురాలి శరీరంపై చాలా చోట్ల తీవ్రమైన గాయాల గుర్తులు ఉన్నాయి. ప్రైవేట్ పార్ట్ నుంచి రక్తం కారుతోంది. మృతదేహాన్ని పోస్టుమార్టం పరీక్షల కోసం ఖల్వా ఆసుపత్రికి తరలించినప్పుడు, గర్భాశయం కూడా బయటకు వచ్చిందని వైద్యులు తేల్చారు. ఎవరో మహిళ ప్రైవేట్ భాగాల్లో ఇనుప రాడ్డు చొప్పించి బయటకు తీసినట్లు వెల్లడైంది. దీంతో అధిక రక్తస్రావం కారణంగా మహిళ మరణించినట్లు తేలింది.

# కేసీఆర్‌తో తనయుడు కేటీఆర్ భేటీ...

**కవిత సంధించిన లేఖ వేళా సర్వత్రా చర్చలు**



**తొవ్వ డెస్క్ ,మే 25:**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్?తో తనయుడు పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ భేటీ అయ్యాడు. ఆదివారం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిన కేటీఆర్, తండ్రితో సమావేశమయ్యారు. కేసీఆర్ కుమార్తె, పార్టీ ఎమ్మెల్సీ కవిత ఇటీవల పార్టీ రజతోత్సవ సభపై తన అభిప్రాయాలు వివరిస్తూ రాసిన లేఖ, ఆ తరువాత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సమావేశంలో కవిత అంశంతో పాటు, కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడం, రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాల నిర్వహణపై కూడా చర్చించినట్లు సమాచారం.కోవర్టులను పక్కకు పెట్టి ముందుకెళ్తే పార్టీ బాగుపడుతుంది : ఇటీవల ఎమ్మెల్సీ కవిత అంతర్గతంగా లేఖ రాసిన సంగతి తెలిసిందే. ఆ లేఖ బహిర్గతం కావడం, ఆ తరువాత కవిత మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ దేవుడని కానీ, ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయని, కోవర్టులను పక్కకు పెట్టి ముందుకెళ్తే పార్టీ బాగుపడుతుందని అంటూ వ్యాఖ్యానించడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశం అయింది. అంతర్గతంగా రాసిన లేఖ బయటకు రావడం కుట్రపూరితమేనని, నాయకుడికి రాసిన లేఖ బహిర్గతమైందంటే దానికి వెనక ఎవరున్నారో ఆలోచించుకోవాల్సి ఉందని ఘాటుగా వ్యాఖ్యానించారు.అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారు : దీనిపై కేటీఆర్ మాట్లాడుతూ, తమ పార్టీ అధినేతకు లేఖ రాయడమనేది తప్పేమీ కాదన్నారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, పార్టీ అధినేతకు సూచనలు చేయాలంటే లేఖలు రాయొచ్చని? వివరించారు. అంతర్గత విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే మంచిదన్నారు. అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారని సమయం వచ్చినప్పుడు వారంతట వారే బయటపడతారు కేటీఆర్ అన్నారు.

# ముగిసిన సమ్మర్ డాన్స్ క్యాంప్

**చర్ల, మే 25**

చర్ల మండల కేంద్రంలో పీ ఏ అకాడమీ హైద్రాబాద్ వారిచే 45 రోజులు గా సమ్మర్ డ్యాన్స్ క్యాంప్ నిర్వహించటం జరిగింది.. ఈ డ్యాన్స్ క్యాంప్ కు చర్ల మండలంలోని చిన్నారులు కు 45 రోజులు పూర్తయిన సందర్భంగా ఆదివారం సమ్మర్ డాన్స్ క్యాంప్ లో పాల్గొన్న వారికీ అకెడమి సర్టిఫికెట్ ఇవ్వటం జరిగింది.ఈ సందర్భగా నిర్వాహకులు నూప ప్రశాంత్ ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మీకోసం మేమున్నాం టీం ఛైర్మెన్ డాక్టర్ "నీలి ప్రకాష్ ,చర్ల వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ ఇర్ప శ్రీను , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళి ,బి ఆర్ ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కుప్పాల సౌజన్య, పిల్లల తల్లి తండ్రులు., తదితరులు పాల్గొన్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

తొవ్వ
సామాన్యుని అవేదన అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి
MONDAY DATE:26-05-2025,THOVVA NEWS.COM




# సర్వసతి నమస్తుభ్యం .....

## నేటి తో ముగియనున్న సరస్వతి పుష్కరాలు







తొవ్వ .ప్రతినిధీ మే 27:

నేటితో సరస్వతి పుష్కరాలు ముగియనున్నాయి. ఈ పుష్కరాలు మే 15 నుండి మే 26 వరకు కాళేశ్వరంలో జరగనున్నాయి. త్రివేణి సంగమం వద్ద ఈ పుష్కరాలు జరగనున్నాయి.నేటి తో ఈ పుష్కరాలు ముగియనున్నాయి, దీంతో భక్తులు భారీ సంఖ్యలో కాళేశ్వరం చేరుకుంటున్నారు. కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తుతున్నారు. ఆదివారం ఒక్క రోజే రెండు లక్షల మంది భక్తులు కాళేశ్వరానికి వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. పుష్కరాలు ముగింపు దశకు చేరుకోవడంతో భక్తుల తాకిడి మరింత పెరిగింది. 15 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది జిల్లా అధికారులు శక్తి వంచన లేకుండా ట్రాఫిక్ సమస్యలను ఇతర సమస్యలు పరిష్కరిస్తున్నారు ఆదివారం సెలవుదినం కావడం సోమవారం తో పుష్కర స్నానం ముగింపు సందర్భంలో అటు భక్తులు ఇటు వివి ఐపి ల తాకిడి భారీగా పెరిగింధీ ఆదివారం గవర్నర్ దంపతులు పుణ్య స్నానం ఆచరించారు , అదేవిధంగా రాష్ట్ర మంత్రి సీతక్క కుటుంభ సమేతంగా హాజరయ్యారు

# అన్ని వసతులు ఉన్నప్పటికీ నియోజకవర్గ రైతుల అరిగోసపడుతున్నారు

## మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్.



**తొవ్వ ప్రతినిధి, ఖానాపూర్, మే 25:**

నర్సంపేట నియోజకవర్గంలో రైతులను దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వం అన్ని మండలలలో మండలానికి ఒక్కంటికి 5వేల మెట్రిక్ టన్నుల గోదాములను గౌరవ ముఖ్యమంత్రి గారిని మెప్పించి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీసుకురావడం జరిగింది. వినియోగంలో ఉన్నప్పటికిని ఇప్పటి ప్రభుత్వం మరియు అధికారులు రైతుల పాలిట శాపంగా మారిన పరస్థితి నిన్నటి వరకు గోదాములలో ఒక్క బస్తా దిగలేదు ఒక్క గోదామాను కూడా అలాట్ చెయ్యలేదు. నియోజకవర్గంలోప్రైవేటు గోదామాలు 60,000 మెట్రిక్ టన్నులు (SWC)20,000 మెట్రిక్ టన్నులు ప్రభుత్వ గోదాములు 49000 మెట్రిక్ టన్నులు మొత్తం సుమారుగా లక్ష ఇరవై తొమ్మిది వేల మెట్రిక్ టన్నులు నియోజకవర్గంలో ఉన్నాయి వసతులు లేవు కాంటలు కాక మరియు కాంటాలు అయినవి గోదామాలు అలాట్మెంట్ చేయక రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. రైతుల గోస డిఎం సివిల్ సప్లై, డి సి ఓ, డి ఎస్ సి ఓ, డీఎంవో మార్కెటింగ్ శాఖ, జాయింట్ కలెక్టర్ మరియు ఎమ్మెల్యే కు కనబడుట లేదా సివిల్ సప్లై అధికారుల నిర్లక్ష్యంతో మార్కెట్ కమిటీ గోదామాలలో డిస్పోజల్ ఓల్డ్ గన్ని, ఎస్ డబ్ల్యూ సి కి చెందిన బియ్యం మార్కెట్ కమిటీ గోదామలలలో 5000 మెట్రిక్ టన్నులు మరియు 2500 మెట్రిక్ టన్నులు దానిలో బేల్స్ %ఽ% గన్నీసు ఉంచడం జరిగింది. అలానే ఎస్ డబ్ల్యూ సి వాళ్ళు నల్లబెల్లి గోదాంలో మూడు బ్లాక్స్ దుగ్గొండి గోదాంలో రెండు బ్లాక్స్ మరియు నర్సంపేట్ గోదాంలో మూడు బ్లాక్స్ లో ఉన్న బియ్యం నిల్వలు మరియు మార్కెట్లో ఉన్న నిల్వలను వెంటనే ఖాళీ చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేసినారు

## వెంకటేశ్వరాచారిని లీడర్స్ అవార్డు తో ఘనంగా సన్మానించిన రాష్ట్ర విశ్వకర్మ నాలెడ్జి సెంటర్



యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :మే 25 అనతి కాలములోనే స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో రాజకీయాలలో విశ్వకర్మల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో నాయకత్వ లక్షణాలు కలిగిన విశ్వకర్మలని గుర్తించి ఆదివారం హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోనీ సన్మాన కార్యక్రమంలో విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ వ్యవస్థాపకులు విశ్వనాధుల పుష్పగిరి చారి ఇప్పటికీ 14 రాష్ట్రాలలో 410 మందిని విశ్వకర్మ లీడర్స్ ని గుర్తించి అందులో యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటకు చెందిన విశ్వకర్మ ముద్దుబిడ్డ బ్రహ్మశ్రీ కన్నెకంటి వెంకటేశ్వరాచారిని సెలక్షన్ చేసి ప్రస్తుత ఏసిపి కిరణ్ కుమార్ చారి హైదరాబాదు తో మెమొంటో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కన్నెకంటి వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు అన్ని రంగాలలో విశ్వకర్మలు ముందుండాలని,రాబోవు స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామం నుండి విశ్వకర్మల ప్రాతినిధ్యం ఉండాలని, విశ్వకర్మ కార్పొరేషన్ సాధించుకోవాలని కోరారు.

## ఆరుట్ల గ్రామా మైనార్టీ కమిటి నూతన ఎన్నిక



**తొవ్వ ,ప్రతినిధి ,మే 26:**

ఆరుట్ల గ్రామ మైనార్టీ నూతన కమిటి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమానికి మండల కో అప్షన్ సభ్యులు సలాం మాజీ.. మార్కెట్ కమిటీ సభ్యులు ఎండి . జానిపాషా ముఖ్య అతిధులుగా . యూసూఫ్ అలి హాజరయ్యారు . ఆరుట్ల గ్రామ మైనార్టీ అధ్యక్షులుగా.ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు .మంచాల మండలం లోని అన్ని గ్రామాలలో మైనార్టీ కమీటీలు వేయాలని పిలుపునిచ్చారు. నూతన అధ్యక్షులు గా యూసూఫ్అలి ప్రజా నాయకులు కంబాలపల్లి భాస్కర్‌ను సన్మానించారు ఈ నూతన కమిటి వేయడానికి ఆరుట్ల లో ఉన్న దాదాపు 120 మంది పాల్గొని కమీటిని విజయ వంతంచేశారు.

# నర్సాపురం గ్రామ పంచాయతీ వాటర్ మెన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## గ్రామపంచాయతీ వర్కింగ్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతి రెడ్డి



యాదాద్రి జిల్లా :వలిగొండ: తొవ్వ ప్రతినిధి: మే 25

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది గ్రామపంచాయతీ కార్మికులు పనిచేస్తూనే ఆకస్మికంగా అనారోగ్యంతో మరణిస్తున్నారు వీరి కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నర్సాపురం గ్రామంలో గత 30 సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో వాటర్ మెన్ గా ఎంపీడబ్ల్యూ వర్కర్ గా పనిచేస్తూ గ్రామ ప్రజల కు అనేక సేవలు చేసి ఆదివారం అనారోగ్యంతో మరణించడం జరిగింది వారి కుటుంబానికి ఎలాంటి పిఎఫ్ గాని ఇన్సూరెన్స్ గాని ప్రభుత్వం ఇచ్చేటటువంటి బెనిఫిట్స్ ఏమి రాలేదు.కావున అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులందరికీ ప్రభుత్వం వెంటనే 10 లక్షల ఇన్సూరెన్స్ మంజూరు చేయాలని చావు ఖర్చుల నిమిత్తం 30 వేల రూపాయలు ఇవ్వాలని అతని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని రాష్ట్రంలో ఉన్నటువంటి 12769 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ ప్రతినెల ఇచ్చే వేతనం కూడా పెండింగ్ లేకుండా ఇవ్వాలని ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం , నర్సాపురం గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## లైసెన్స్ డ్ సర్వేయర్లు కు నేటి నుంచి శిక్షణ కార్యక్రమం

### ఏడి ఎస్ఎల్ఆర్ ఏ.నరసింహమూర్తి

తొవ్వ ,మహబూబాబాద్ ,మే 29



నేటి నుంచి జిల్లాలోని లైసెన్స్ డ్ సర్వేయర్లుకు శిక్షణ కార్యక్రమం అనంతరం రోడ్డు లోని తెలంగాణ మోడల్ స్కూల్లో నిర్వహించనున్నట్లు జిల్లా ల్యాండ్ సర్వేయర్ ఎడి నర్సింహా మూర్తి తెలిపారు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలియాయేజేస్తూ ,ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం- 2025, ను పక్కగా అమలు చేయడానికి ఇప్పటికే ఎంపికైన జిల్లాలోని ( 390 ) గుర్తింపు పొందిన సర్వేయర్లు నుండి మొదటి విడతగా (203) మందికి ఈ నెల 26 నుండి జూలై 26, వరకు (50) రోజులు ఉదయం,9 నుండి సాయంత్రం 5 వరకు తరగతులు, మధ్యాహ్నం క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహించి వారికి శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని,ఎంపికైన సర్వేయార్లు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు.

## ఇది సంగతి ... ...

**మహబూబాబాద్ జిల్లాలో భ్రుణహత్యలు ఆరెంపీ డాక్టర్లదే హవ ....**

**రేపటి సంచికలో మీ తొవ్వ డైలి లో**



## వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.



బయ్యారం,తోవ్వ, మే 25.

బయ్యారం మండలం గంధంపల్లి-కొత్తపేట గ్రామంలో సమ్మక్క-సారలమ్మ గుడి ప్రాంగణంలో ఆదివారం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సతీసమేతంగా హాజరై నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు.అనంతరం గుడి పూజారి ఇమ్మడి సురేష్ స్వామి ద్వారా ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య-లక్ష్మీ దంపతులకు నూతన పట్టు వస్త్రాలను సమర్పించారు.అనంతరం సింగారం-2 కాలనీలో జరుగుతున్న గ్రామ దేవత సవర్ లచ్చమ్మ పండుగకు హాజరై దేవతను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ను, బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ని శాలువా తో ఘనంగా సన్మానించారు.వారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఉన్నారు...ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ జూలకంటి సీతారాంరెడ్డి, చెరుకుపల్లి నాగమణి నరసయ్య, వేల్పుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గోపాల్, మాజీ వార్డు మెంబర్ చల్లా సురేష్,కారుబోతుల రామ్మూర్తి, కొలిపాక రవి, బానోతు రాజు, ఉదయ్, భద్రయ్య ధనసరి, పసుపులేటి సతీష్, ఉన్నా రామయ్య, నిమ్మగడ్డ శివ, సతీష్, పుల్లూరి బాలరాజు, మాతంగి ఉపేందర్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ స్ఫూర్తి మనకు ఆదర్శం .

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

తొవ్వ,తోరూరు ,మే 25:



రాజ్యాంగ స్ఫూర్తి మనకు ఆదర్శం అని భారత రాజ్యాంగ శిల్పి, మహా నాయకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణలో పాలకుర్తి శాసన సభ్యులు యశస్వినిరెడ్డి అన్నారు . ఆదివారం మడిపెల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి .ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాబాసాహెబ్ జీవితాన్ని, సిద్ధాంతాలను మనం స్మరించుకునే సందర్భం అని గుర్తు చేశారు . ఆయన అణగారిన వర్గాలకు సమాన హక్కులు సాధించడంలో కీలక పాత్ర పోషించారని రాజ్యాంగ రూపకర్తగా ఆయన అందించిన విలువల బాటలోనే మనం నడవాలని పిలుపునిచ్చారు , రు.. అంబేద్కర్ ఆశయాలను నేటి యువతలో నాటేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు..ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మడిపెల్లి గ్రామానికి గర్వకారణం. ఆయన జీవితాన్నే ఒక ఉద్యమంగా మలచిన గొప్ప నాయకుడు. నేడు మనం అనుభవిస్తున్న హక్కులు, అవకాశం %-% ఇవన్నీ ఆయన బలమైన చట్టాల ఫలితం, అని అన్నారు.ప్రభుత్వ పథకాలను అందరికీ సమానంగా అందించాలన్నదే మా లక్ష్యం. అని అంబేద్కర్ చూపిన మార్గం అనుసరిస్తేనే సామాజిక న్యాయం సాధ్యమవుతుంది. మహిళలు, దళితులు, అణగారిన వర్గాలు అన్ని రంగాలలో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు . కార్యక్రమాన్ని



విజయవంతంగా నిర్వహించిన గ్రామ యువతను, నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు..ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు ,పాల్గొన్నారు..

# మినీ ట్యాంక్ బ్యాండ్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



తొవ్వ ,తోరూరు ప్రతినిధి,మే 25:

తొర్రూరు పట్టణంలోని ప్రముఖ జలాశయమైన పెద్దచేరువులో జరుగుతున్న మినీ ట్యాంక్ బ్యాండ్ అభివృద్ధి పనులను ఆదివారం పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి , స్థానిక ప్రజాప్రతినిధులు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా చెరువు పరిసర ప్రాంతాల్లో నడుచుకుంటూ



పనులను వివరంగా తనిఖీ చేశారు కాంట్రాక్టర్లతో నిర్మాణ పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ, పెద్దచేరువు మినీ ట్యాంక్ బ్యాండ్ పునరుద్ధరణ పనులు పూర్తయ్యాక తొర్రూరు పట్టణానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. ప్రధానంగా భూగర్భ జలాల మట్టానికి ఇది ఎంతో దోహదం చేస్తుంది. వర్షాకాలంలో వచ్చే వరద నీటిని నిల్వ చేసేందుకు ఈ ట్యాంక్ బ్యాండ్ ముఖ్య భూమిక పోషిస్తుంది’ అని తెలిపారు..ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని, చెరువుల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు

# తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఎన్నిక

## అధ్యక్షులుగా సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశం

తొవ్వ ,సంస్థాన్ నారాయణపూర్ , మే 25:



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల కమిటీ నూతనంగా ఆదివారం ఎన్నుకున్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుమ్మడి అంజిరెడ్డి, శ్రీపతి రామిరెడ్డి, కొలను వేణుగోపాల్ రెడ్డి, కుందారపు యాదయ్య హాజరై మండల కమిటీని ఎన్నుకున్నారు . మండల అధ్యక్షులుగా అవ్వారి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా కాటేపల్లి వెంకటేశం, కార్యనిర్వహక కార్యదర్శిగా ముత్యాల నరసింహ, దుబ్బాక స్వామి, బొడ్డుపల్లి అంజయ్య, పందుల సత్తయ్య, సరిపల్లి శంకరయ్య, మెగావత్ శివ, కోశాధికారిగా మంగ నరసింహ లను ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షులు నీళ్ల జంగయ్య, గుజ్జ గ్రామ శాఖ నర్రి నర్సింహ, కారదర్శి ఎర్ర మహేష్,మహమ్మదాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు ముత్యాల బిక్షపతి, వావిళ్ళపల్లి గ్రామ శాఖ కార్యదర్శి దుబ్బాక స్వామి, పుట్టపాక గ్రామ శాఖ అధ్యక్షులు భగవంతుయ్య,నాయకులు ఎర్ర మహేష్, శ్రీధర్,మేకల వెంకటేశం, విడం వెంకటేష్, అనముల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన



**తొవ్వ,కొత్తగూడ మే 25 :**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని సాదిరెడ్డిపల్లి గిరిజన ఏజెన్సీ ప్రాంతంలోని ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దినటువంటి గిరిజన ఆశ్రమ పాఠశాల సాదిరెడ్డిపల్లి పాఠశాలకు ఎంతో పేరు ఉంది. 2008 బ్యాచ్ కు చెందిన 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు కలిసి వారి ఆనందాన్ని పంచుకోవడం జరిగింది.సుమారుగా 18 సంవత్సరాల తర్వాత కలిసిన తరుణంలో పాఠశాల ఆవరణలో గడిపిన స్మృతులను గుర్తుకు చేసుకొని ఆనందాన్ని పంచుకున్నారు.

# బ్లాక్‌బస్టర్ రజతోత్సవం కోసం..!

# పోస్టర్ ఆవిష్కరణతో కిక్ స్టార్ట్..!!

తొవ్వ ,మహబూబాబాద్ జిల్లా, మే 24:




మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్లో మధ్యాహ్నం 12 గంటలకు తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) 25 వసంతాల రజతోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన టీయూడబ్ల్యూజే, హెచ్143 రాష్ట్ర ఉపాధ్యక్షులు లెనిన్ తమ ప్రసంగంతో జర్నలిస్టులలో గన్‌షాట్ స్ఫూర్తి నింపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై, తమ ఐక్యతను చాటిచెప్పిన యూనియన్ మిత్రులు మే 31న హైదరాబాద్‌లోని జలవిహార్‌లో జరగనున్న అసలు రజతోత్సవ వేడుకలకు ఇది ట్రైలర్ మాత్రమేనని, అసలు వేడుకను బ్లాక్‌బస్టర్ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ విజయానికి కృషిచేసిన జిల్లా కన్వీనర్, టీయూడబ్ల్యూజే, హెచ్143 మద్దినేని గుట్టయ్య, గాడేపల్లి శేఖర్, పల్లె శ్రీనివాస్‌లను లెనిన్ అభినందించారు.

జర్నలిస్టులంతా ఒకే త్రాటిపై నడిచి, రజతోత్సవ విజయానికి బలమైన పునాది వేశారని 'వారెవ్వా' అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య, కో కన్వీనర్స్ గాడేపల్లి శేఖర్, పల్లె శ్రీనివాస్, టౌన్ అధ్యక్షుడు హనుమండ్ల రామకృష్ణ రెడ్డి,ఉపాధ్యక్షులు, కిరణ్, అంంబటి వెంకన్న, రాసురి లక్ష్మణ్, జనరల్ సెక్రటరీ నల్లకుంట్ల కరుణాకర్, కోశాధికారి తప్పెట్ల రాజు, సహాయ కార్య దర్శి గుంటి శ్రీధర్,తోకల రామచంద్రు, కమిటీ సభ్యులు నవీన్, సీతారాం, యాకుబ్ పాషా, సీనియర్ పత్రికేయులు గౌస్ పాషా బానోత్ చందు, పసుపులేటి వెంకటేశ్వర్లు, దేవేంద్ర చారి, ఇండ్ల మహేష్, మాదాసు మహేష్, లావుడియా మనోహర్ చౌహాన్ మరియు సోషల్ మీడియా ఇన్చార్జి తేజవత్ శ్రీను లు పాల్గొన్నారు.




MONDAY తొవ్వ 26-05-2025

## కోరగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో చోరీ

### స్వామి వారి విగ్రహాన్ని అపహరించిన గుర్తుతెలియని వ్యక్తులు





తొవ్వ ,నెల్లికుదురు ,మే 25:
, నెల్లికుదురు మండలం నర్సింహులా గూడెంలోని కోరగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో దేవుని విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకొని వెళ్లారు . ఈ విషయాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ఆదివారం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు నెల్లికుదురు ఎస్సై గుట్ట పై దేవాలయంలోని విచారణ చేశారు దొంగల్ని త్వరలోనే పట్టుకుంటామన్నారు.

## మోడీ నోటా సంగారెడ్డి మహిళా రైతుల మాట




తొవ్వ డెస్క్ .మే 25:
తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా మహిళలు డ్రోన్ల ద్వారా వ్యవసాయ పనులు చేస్తూ 'స్కై వారియర్స్'గా మారారు. వారి ఈ కృషిని ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రశంసించారు. 50 ఎకరాలకు పైగా పొలాల్లో పురుగు మందులు పిచికారీ చేయడానికి డ్రోన్లను ఉపయోగిస్తున్నారని.. దీనివల్ల ఎండ, రసాయనాల ప్రమాదం తగ్గి పని సమర్థత పెరిగిందని ప్రధాని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ విషయాన్ని పంచుకుంటూ.. మోదీ ప్రభుత్వం నారీ శక్తి సాధికారతకు కట్టుబడి ఉందని తెలిపారు. ఈ ఆవిష్కరణ గ్రామీణ మహిళల సాధికారతకు ఒక ఆదర్శంగా నిలుస్తోంది.

## నీవు లేక నేను లేను ...

### భార్య మరణం తో పక్కనే సమాధి నిర్మించుకొని భర్త ఆత్మ హత్య..




తొవ్వ , డెస్క్ ,మే 26:
భర్త ను కడతేర్చిన భార్యలు ,భార్యలను చంపుతున్న భర్తలు చూస్తున్న ఈ రోజుల్లో భార్య మరణం తో ఆమె సమాది వద్దే భర్త సమాది నిర్మించుకొని ఆత్మ హత్య చేసుకున్నారు ,భార్య మరణం ఒక వ్యక్తిని ఎంతగా కుంగదీస్తుందో చెప్పడానికి ఇదొక ఉదాహరణ. హనుమకొండ జిల్లాలో ఒక వృద్ధుడు తన భార్య మరణాన్ని తట్టుకోలేక, ఆమె సమాధి పక్కనే తన సమాధిని నిర్మించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆరు దశాబ్దాల అనుబంధం ఒక్కసారిగా తెగిపోవడంతో అతను ఇలాంటి దారుణ నిర్ణయం తీసుకున్నాడు. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. భాగస్వామి తోడు లేకపోతే.. జీవితం ఎంత దుర్భలంగా మారుతుందో ఈ సంఘటన చూస్తే అర్థం అవుతుంది.మనిషికి ఎన్ని బంధాలున్నా సరే.. కడవరకు తోడుగా నిలిచేది జీవిత భాగస్వామితో ముడిపడిన బంధం మాత్రమే. అందరూ మనల్ని వదిలేసి వెళ్లినా సరే.. భాగస్వామి ఒక్కరే మన వెన్నంటి ఉంటారు. కష్టసుఖాల్లో సమానంగా పాలు పంచుకుంటారు. మరి అలాంటి తోడు.. మరణం సంభవించి దూరమైతే.. మిగిలిన వారి బాధను వర్ణించడానికి మాటలు చాలవు. ఇక కొందరైతే తమ తోడు లేని లోకంలో.. ఒంటరిగా మిగిలి తాము మాత్రం ఏం చేస్తామని భావించి.. దారుణ నిర్ణయాలు తీసుకుంటారు.

## నైరుతి రుతు పవనాలు వచ్చేశాయ్ ...



నైరుతి రుతుపవనాలు దేశంలోని పలు ప్రాంతాలకు విస్తరించాయి. పశ్చిమ మధ్య, తూర్పు మధ్య అరేబియా సముద్రంతో పాటు కొన్ని ప్రాంతాలకు, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలకు, గోవా అంతటా మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలు, పశ్చిమ మధ్య, ఉత్తర బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు మిజోరాంలోని కొన్ని ప్రాంతాలు, మణిపుర్?, నాగాలాండ్?లోని కొన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరించాయని హైదరాబాద్? వాతావరణ కేంద్రం వెల్లడించింది